



రామడుగు: ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన బేడ బుడిగజంగాల సంఘం నాయకులు గంగాధర: నాయకుడికి గులాబీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుంకె

# పథకాలను మెచ్చే బీఆర్ఎస్‌లో చేరికలు

- పార్టీ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

గంగాధర, నవంబర్ 1: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి-రవి, బీజేపీ ఎంపీటీసీ గంగాధర భాగ్యలక్ష్మి-రాజయ్య, మాజీ వైస్ ఎంపీపీ పొన్నం విజయ-పరశురాములు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతంపై మమకారం ఉండదన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, వైస్ ఎంపీపీ కంకణాల రాజ్‌గోపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గునుకొండ బాబు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

### సుంకెకు బేడబుడిగజంగాల మద్దతు

చొప్పదండి (రామడుగు), నవంబర్ 1: రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన బేడ బుడిగజంగాల కులస్తులు బుధవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతు ప్రకటించారు. సంఘం అధ్యక్షుడు కొడగంటి అంజయ్య ఆధ్వర్యంలో నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి సుంకె రవిశంకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానికుడైన రవిశంకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే జరుగుతుందని విశ్వసించి బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించినట్లు బేడ బుడిగజంగాల సంఘాల నాయకులు పేర్కొన్నారు.

## జైపాల్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



జైపాల్‌రెడ్డితో గంగాధర మండల నాయకులు

గంగాధర, నవంబర్ 1: మైత్రీ గ్రూప్స్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు కొత్త జైపాల్‌రెడ్డి మంగళవారం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కాగా, జైపాల్‌రెడ్డిని కరీంనగర్‌లోని కార్యాలయంలో మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా జైపాల్‌రెడ్డిని శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్‌రావు, మాజీ ఎంపీపీ పడిదపెల్లి కిషన్, మాజీ వైస్ ఎంపీపీ కర్ర బాపురెడ్డి, నాయకులు పొన్నం పరశురాములు, రామిడి సురేందర్, ఉప్పు ప్రశాంత్ తదితరులున్నారు.

## యాదవ సంఘం కార్యవర్గం



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న యాదవ సంఘం సభ్యులు

గంగాధర, నవంబర్ 1: మండలంలోని గోపాల్‌రావుపల్లి యాదవ సంఘం కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాదం శంకర్, ఉపాధ్యక్షుడిగా గుండెల్లి ఐలయ్య, కోశాధికారిగా నాగారపు రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా, నూతన కార్యవర్గ సభ్యులను సంఘం సభ్యులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యవర్గానికి గొర్రె పిల్లను బహూకరించారు. కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విజయవంతం చేయాలి

చొప్పదండి(రామడుగు), నవంబర్ 1: హైదరాబాద్‌లో ఈనెల 18న నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తడకొండ శంకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 3న మండల కేంద్రంలో నిర్వహించే మాదిగల విశ్వరూప సన్నాహక సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు ట్రస్మా మద్దతు



మాట్లాడుతున్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు

చొప్పదండి, నవంబర్ 1: బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు ట్రస్మా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు స్పష్టం చేశారు. పట్టణంలో ట్రస్మా మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం పాఠశాలలకు బడ్జెట్‌ను పెట్టి చేయూతనందించిందని తెలిపారు. సుంకె రవిశంకర్ 30 సంవత్సరాలు విద్యారంగంలో విశిష్ట సేవలందించారని, గతంలో ఎమ్మెల్యేగా గెలిచి చొప్పదండి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. మళ్లీ చొప్పదండి ఎమ్మెల్యేగా రవిశంకర్‌ను గెలిపించుకునే బాధ్యత ట్రస్మాపై ఉందని పేర్కొన్నారు. కెప్టెన్ మధుసూదన్ రెడ్డి, చొప్పదండి, రామడుగు, గంగాధర, బోయినపల్లి, కొడిమ్యాల, మల్యాల మండలాల ట్రస్మా బాధ్యులు, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



కాట్నపల్లిలో సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి, నవంబర్ 1: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు శ్రీరామరక్షగా ఉంటాయని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. కాట్నపల్లిలో బుధవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, కారు గుర్తుకే ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య- వినయ్, సింగిల్ విండో చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి, లింగంపల్లి లావణ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, ఆర్బీఎస్ మండల కన్వీనర్ గుడిపాటి వెంకట రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి, నాయకులు సీపెల్లి గంగయ్య, కట్టెకోల లక్ష్మణ్, లింగంపెల్లి రవీందర్, ముద్దం కుమార్, కడారి వెంకటేశ్, రావణ్, గ్యాజంగి రాములు, కుమార్, రాపెల్లి ఐలయ్య, మల్లేశం, గట్టయ్య, పద్మ పాల్గొన్నారు.

## పరామర్శ



శివ గణేశ్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశ్వరరావు

చొప్పదండి (రామడుగు), నవంబర్ 1: రామడుగు మండలం దత్తోజిపేట గ్రామానికి చెందిన బడుగు శివ గణేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. కాగా, బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, సీనియర్ నాయకుడు కలిగేటి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



చొప్పదండి: వెదురుగట్టలో ధాన్యం కొను గోలు కేంద్రం ప్రారంభిస్తున్న సహకార సంఘం సీఈవో కళ్లెం తిరుపతి రెడ్డి

చొప్పదండి, నవంబర్ 1: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి సహకార సంఘ సీఈవో కళ్లెం తిరుపతి రెడ్డి కోరారు. మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్టు, చాకుంట, రుక్మాపూర్ గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సెంటర్ల ఇన్‌చార్జులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు



రామడుగు: వెదిరలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

చొప్పదండి(రామడుగు), నవంబర్ 1: మండలంలోని వెదిర, దేశరాజ్‌పల్లి, కిష్టాపూర్, పందికుంటపల్లి, షానగర్, కోరటపల్లి, రామడుగు, దత్తోజీపేట, లక్ష్మీపూర్ గ్రామాల్లో ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం అధికారులు ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల స్పెషల్ ఆఫీసర్ ప్రియదర్శిని, జిల్లా సహకార శాఖ నోడల్ అధికారి ఎండీ జలాలొద్దీన్ అక్బర్, ఏఈవో సంపత్, పాక్స్ సెక్రటరీ మల్లేశం, సెంటర్ ఇన్‌చార్జులు, రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి చేయూత

చొప్పదండి (రామడుగు), నవంబర్ 1: ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవా సంస్థ 'హోప్ ఫర్ స్పందన' ఉపాధ్యక్షుడు లక్ష్మీనరసింహం సారథ్యంలో సుష్మ దీప్తి ఆర్థిక సహకారంతో రామడుగు మండలం లక్ష్మీ పూర్‌కు చెందిన దివ్యాంగుడు పాతగంటి చంద్రశేఖర్‌కు రూ. లక్షా ముప్పై వేలతో కిరాణ దుకాణం పెట్టించారు. దుకాణాన్ని బుధవారం రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షుడు, సంస్థ ప్రతినిధి గజ్జల అశోక్ ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు నవీన్‌కుమార్, అనిల్ కుమార్, మహేశ్, ప్రణయ్, రాజ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



కిరాణ దుకాణాన్ని ప్రారంభిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు